రాగం :　　　　　　　　　　　రచన :

తాళం :　　　　　　　　　　　సంగీతం :

గానం : వేదవతీ ప్రభాకర్

# 155. విరబూసి ఇరులతరులు

ప॥ విరబూసి ఇరులతరులు విరిగి నేలకొరిగి

పారే కెరటాల ఝరులు జారి ఎతల దూరె ॥విరబూసి॥

చ॥1 ఎదలోపల వేనవేల రోచిర్వర్ణాలు లేచి ॥2॥

ఎగబ్రాకీ బ్రతుకు తీగ ఎల్లెడ కుసుమాలు పూచి ॥2॥

వెన్నెల వికసించె నేడు వెలుతురు ప్రవహించె చూడు ॥2॥

వేసారిన బ్రతుకులకిక వెలుగుల నెలరాజు తోడు ॥2॥ ॥విరబూసి॥

చ॥2 మూగిన చీకట్లలోన రాగదీప్తి చివురులేచి ॥2॥

జాతిజనుల కనులలోన జ్యోతిర్మాలికలు వీచి ॥2॥

పున్నమి పులకించె నేడు పూవై విరిసింది చూడు ॥2॥

పుడమిలోని అణువణువున పుష్పించెను చలువరేడు ॥2॥ ॥విరబూసి॥